# శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

ఈ వ్రతమును ముఖ్యముగా పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, పౌర్ణమి ఇలాంటి తిథులలో గాని, అన్ని శుభకార్యములలో గాని నిర్వహించుకోవచ్చు. ఈ వ్రతమునకు కావలసిన పూజా సామాగ్రి, పూజా మండపమును ఏవిధముగా సిద్ధంచేసుకోవలెనో ఈ క్రింద సవివరముగా తెలియ జేస్తు న్నాము

| | | | |
|---|---|---|---|
| పసుపు | 100 gr. | చిల్లరడబ్బులు | 35 (1rs coins ) |
| కుంకుమ | 100 gr. | దారపుబంతి | 1 |
| విడిపూలు | 1 kg. | ఆవు పాలు | 1/2 lt. |
| పూలమూరలు | 20 | ఆవు పెరుగు | 50 grms |
| పండ్లు | 5 types each 6 no. | ఆవు నెయ్యి | 100 grms |
| తమలపాకులు | 75 | తేనే | 100 grms |
| వక్కలు | 200 gr. | పంచదార | 1 Kg |
| అగరుబత్తీలు | 1 packet | యాలకులు | 10 Rs, |
| హారతికర్పూరం | 200 gr. | జీడిపప్పు | 100 gr. |
| గంధం | 1 box | కిస్మిస్ | 50 grms |
| ఖర్జూరపండ్లు | 100 gr. | గోధుమ రవ్వ | 1 Kg. |
| పసుపుకొమ్ములు | 150 gr. | దీపారాధన కుందులు | 1 set |
| టవల్స్ | 1 | వత్తు లు | 1 packet |
| జాకెట్ ముక్కలు | 2 | నువ్వుల నూనే | 1/4 kg |
| బియ్యము | 3 kg. | కలశం చెంబు | 1 |
| కొబ్బరికాయలు | 9 | మామిడిఆకులు | |

ముందుగా ఒక పీట తీసుకొని దానిని చక్కగా అలంకరించుకొని, మీరు ఎక్కడైతే వ్రతము చేయాలని అనుకుంటారో ఆప్రదేశమును చక్కగా తుడిచి ముగ్గులు వేసుకొని దానిమీద మీరు సిద్ధము చేసుకున్న పీటను వుంచుకోవాలి. దానిపైన ఒక తెల్లటి అంచుగల టవల్ ను పరచి దానిమీద బియ్యము పోయవలెను. ఇప్పుడు ఒక కలశము చెంబు (రాగిది లేదా వెండిది) తీసుకొని దానికి గంధముతో బొట్టుపెట్టి దానిపై కుంకుమను అలంకరించి దానికి ఒక తోరణము (మామిడి ఆకును గాని తమలపాకును గాని మడచి దారము కట్టవలెను) కట్టవలెను. ఇలాంటి తోరణములను మీ కుటుంబ సభ్యులను బట్టి ఎన్ని కావలెనో అన్ని సిద్ధముగా వుంచుకోవలెను. దానిలో సగానికిపైగా నీరు పోసి దానిలో కోణాలు పైకి ఉండేటట్లు గా మామిడి ఆకులను గాని తమలపాకులను గాని ఉంచి వాటి మధ్యలో ఒక పీచు తీసిన కొబ్బరికాయను వుంచి దానిపై రవికల గుడ్డను (ఒక జాకెట్ ముక్కను తీసుకొని దానిని త్రికోణ ఆకారములో మలచి ) వుంచవలెను. ఆ జాకెట్ ముక్కకు గంధము, కుంకుమతో బొట్టు పెట్టి దానిపై పూల హారము వేయవలెను. ఈ విధముగా తయారు చేసుకున్న కలశమును పీట మీద మధ్యలో రెండు తమలపాకులు వేసి దానిపై ఈ కలశమును వుంచవలెను. ఈ క్రింద చిత్ర రూపములో చూపిన విధముగా నవగ్రహములను అమర్చుకోవాలి. ప్రతి గ్రహమునకు రెండు తమలపాకుల చొప్పున తొమ్మిది గ్రహములను వుంచుకోవాలి. తమలపాకులు పెట్టేటప్పుడు వాటి కోణాలు తూర్పు వైపుగాని, ఉత్తరము వైపుగాని ఉండేటట్లు వుంచుకోవాలి. ఆ ఆకులమీద మూడు వక్కలు, ఒక పండు వుంచవలెను. ఇప్పుడు అలాగే నవగ్రహాలకు వెలుపలు ఎనిమిది దిక్కుల (తూర్పు, ఆగ్నేయము, దక్షిణము, నైరుతి, పడమర, వాయువ్యము, ఉత్తరము, ఈశాన్యము ) ఎనిమిది ఆకులు వేసి వాటిపైన ఒక్కొక్క వక్కను, పండును వుంచవలెను. ఈ మండపము ఏర్పరచుకున్న తరువాత కలశము వెనకాల సత్యనారాయణ స్వామి పటమును వుంచవలెను. దానికి కూడా అలంకారము చేసి పూజ మాల వేయవలెను. దీపారాధనకు రెండు కుందులను తీసుకొని వాటిలో ఆవునెయ్యి వేసి సిద్ధముగా వుంచుకోవలెను. ఇప్పుడు ఒక గిన్నెలో పసుపు తీసుకొని దానిలో కొన్ని నీళ్ళు వేసి రెండు పసుపు ముద్దలను చేసుకోవాలి. దానిలో ఒకటి పిరమిడ్ ఆకారములో చేసుకోవాలి, రెండవది అలాగే చేసుకొని పైన రెండు లేదా ఐదు ముఖములు కలిగినట్లు గా చేసుకోవలెను. దీనిలో పిరమిడ్ ఆకృతిలో వున్నది గణపతి గాను, ఐదు ముఖములు దానిని గౌరీదేవి గాను పూజించాలి. గౌరీదేవిని కలశమునకు పక్కగా మరియొక

రెండు ఆకులు వేసి దానిపై అమ్మవారిని వుంచవలెను. ఒక పళ్ళెములో కొన్ని బియ్యము తీసుకొని దానిపై రెండు తమలపాకులు వేసి దానిపై ఈ గణపతిని వుంచుకోవాలి. చేతికిన్డికి ఒక కలశము చెంబులో నీరు తీసుకొని వుంచుకోవాలి. మరియు ఆచమనీయము చేసుకోవడానికి ఒక చిన్న గ్లాసులో నీరు, చెంచా పంచపాత్ర)వుంచుకోవాలి.




